




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
ఫిబ్రవరి 15, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు...
## అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?

- కూటమి బడ్జెట్‌లో నాయకుల పేర్లు తప్ప కేటాయింపులు లేవన్న బొత్స
- మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మోసం చేశారని విమర్శ
- ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్ర అప్పుల లెక్కలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని వ్యాఖ్య
- ఈ బడ్జెట్ ప్రజల ధైర్యాన్ని, స్థైర్యాన్ని దెబ్బతీసిందని తీవ్ర విమర్శ



2లో

## అసెంబ్లీకి ఒకే వస్త్రధారణలో వచ్చిన కూటమి మహిళా ప్రజాప్రతినిధులు..

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో శివరాత్రి ముందస్తు సందడి
- ఒకే రకమైన వస్త్రధారణలో మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో ప్రత్యేకంగా భేటీ
- మహిళా ప్రజాప్రతినిధుల ఐక్యతను అభినందించిన పవన్
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు సంధ్యారాణి, సవిత, ఎమ్మెల్యే మాధవి



2లో



## ఎవరొచ్చినా కాదనకుండా పార్టీలో చేర్చుకోవాలి

- ఏమాత్రం అవకాశమున్నా వదలొద్దు
  కొత్తగూడెం సీపీఐకి.. బైంసా మజ్లిస్‌కు ఇద్దాం
- మంత్రులు బాగా పనిచేశారు.. భేష్
- పురపాలక సంఘాలను దేశంలోనే
- ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపడదాం
- ఇదే ఊపుతో పరిషత్ సంగ్రామంలో గెలుద్దాం
- త్వరలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు!
- మంత్రులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో

# కష్టాల బండిని గాడిన పెట్టడమే లక్ష్యం

- భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్
- సంక్షేమాన్ని కొనసాగిస్తూ అభివృద్ధి
- మూలధన వ్యయం పెంచుతూ ప్రగతి
- రెవెన్యూ లోటు కట్టడిపైనా దృష్టి.. జీఎస్‌డీపీలో అప్పుల వాటాపై నియంత్రణ
- 3,32,205 కోట్లతో రాష్ట్ర బడ్జెట్.. 2025-26 కంటే 10 వేల కోట్లే పెంపు
- కేంద్ర నిధులపై వాస్తవిక అంచనా.. రెవెన్యూ వ్యయం రూ.2,56,142 కోట్లు
- అందులో సంక్షేమ వ్యయం వాటాయే 23 శాతం



అమరావతి :కేంద్రం నుంచి ఆగిన రెవెన్యూ లోటు భర్తీ నిధులు, ఇతర గ్రాంట్లలో కోత ఒకవైపు! అనుకున్నంతగా పెరగని సొంత ఆదాయం మరో వైపు! ఈ పరిస్థితుల మధ్యే... వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని కొంత వాస్తవిక అంచనాలతో 2026-27 బడ్జెట్‌ను రూపొందించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం రూ.3,32,205 కోట్ల అంచనాలతో అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రెవెన్యూలోటు గ్రాంటు, ఇతర గ్రాంట్ల రూపంలో కేంద్రం నుంచి వచ్చే ఆదాయం నిలిచిపోవడం, కేంద్ర పన్నుల్లో రాష్ట్రం వాటా అనుకున్నంత పెరగకపోవడంతో రాష్ట్రానికి రూ.15,000 కోట్లకుపైగా నిధులు ఆగిపోయాయి. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కంటే కొత్త బడ్జెట్‌ను కేవలం రూ.10వేల కోట్లు మాత్రమే పెంచారు. ఆ లెక్కలు

- మిగతా 2వ పేజీలో




## 30 మున్సిపాలిటీలకుపైగా గెలుచుకుంటామని అనుకున్నాం కానీ

- ఎక్స్ అఫీషియో ఓట్ల నమోదు విషయమై సీఎస్‌తో మాట్లాడాం
- 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటామని అనుకున్నాం.. కొంత తగ్గింది
- హంగ్ వచ్చిన చోట కూడా మాకు అనుకూలంగా ఉంటుంది
- స్థానికంగా జరిగిన ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయి-కేటీఆర్

2లో

# ఈఎల్‌ఎఫ్‌పై ల్యాండైన మోదీ



### లాంఛనంగా జాతికి అంకితం

### ఈశాన్యంలో తొలి హైవేరన్‌వే గర్వించదగ్గ క్షణాలివి: ప్రధాని

గువాహటి/మోరాన్: ఈశాన్య భారతదేశంలో నిర్మితమైన తొలి హైవేరన్‌వేను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. అస్సాంలోని దిబ్రూగఢ్ జిల్లాలో మోరాన్ సమీపంలో నేషనల్ హైవే 37పై సిద్ధం చేసిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ (ఈఎల్‌ఎఫ్)పై వాయుసేనకు చెందిన సీ130జె రవాణా విమానంలో ప్రధాని దిగారు. అనంతరం దాన్ని లాంఛనంగా జాతికి అంకితం చేశారు. ఈశాన్య భారతదేశానికి తొలి ఈఎల్‌ఎఫ్ సదుపాయం అందుబాటులోకి రావడం నిజంగా గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రాకృతిక విపత్తులు తదితర సమయాల్లో ఈ సదుపాయం ఎంతగానో ఉపయోగపడుతుందని హర్షం వెలిబుచ్చారు.

## కుట్రలు చేస్తే... మీ అందరినీ రాజకీయ సమాధి చేస్తా: బండి సంజయ్

- కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదే అన్న బండి సంజయ్
- మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటున్నాయని మండిపాటు
- ఆ రెండు పార్టీలు ఒకటే అనే విషయం కరీంనగర్ వేదికగా బయటపడుతోందని విమర్శ



2లో

## ది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

- తాము రాజకీయ పార్టీగా మారబోతున్నట్లు తెలియగానే బీఆర్ఎస్ ట్రోలింగ్ చేసిందని ఆగ్రహం
- బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికైనా తప్పులను సరిదిద్దుకోవాలని కవిత సూచన
- వడ్డేపల్లిలో ఏఐఎఫ్‌బీ, తెలంగాణ జాగృతి కలిసి విజయం సాధించిందన్న కవిత

# కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్‌లో కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రసాద వితరణ

**భక్తి ,శ్రద్ధతో కృష్ణ గోపాల్ సేవా సమితి మానవ సేవ**
**11 సంవత్సరాల అప్రతిహత సేవా ప్రస్థానం**








కర్మన్ ఘట్ వార్త మిర్రర్ ప్రతినిధి : కర్మన్ ఘాట్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి శనివారం కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కృష్ణ గోపాల్ సేవ సంస్థ లక్ష్యం.! ఒక దశాబ్దానికి పైగా. నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి కృష్ణ గోపాల్ సేవ సమితి అంకితభావంతో పనిచేస్తుందని సంస్థ అధినేత కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. మీ అందరి సహకారం మరియు ఆ భగవంతుని ఆశీర్వాదంతో మేము 11 సంవత్సరాల ఘనమైన నిస్వార్థ సేవను విజయవంతంగా నడుపుతున్నామని తెలిపారు.

**కృష్ణ గోపాల్ సేవ సమితి నిర్వహించే కార్యక్రమాలు**

అన్నదానం: ఆకలితో ఉన్నవారికి అభాగ్యులకు పోషకహారాన్ని అందించడం

గో సేవ: గోవులకు అంకితభావంతో సంరక్షణ. ఆశ్రమం మరియు వైద్య చికిత్స అందించడం

వైద్య సహాయం: పేదలకు ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం మందులను పంపిణీ చేయడం

అనాధ పిల్లలకు వృద్ధులకు: పుట్టినరోజు. వివాహ వార్షికోత్సవం. పండుగలు లేదా స్మరణ దినాలు కృష్ణ గోపాల్ సేవా సమితి తో కలిసి పిల్లలు మరియు వృద్ధుల ముఖాల్లో ఆనందాన్ని పంచడం. వేసవిలో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను మా సంస్థ నిర్వహిస్తుందని కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు.




## బైరామాల్ గూడ ఫ్లైఓవర్‌కు మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టాలి

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్ బి నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్**

ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాజ్యాధికారం పార్టీ నాయకులు మాట్లాడుతూ బిజెపి,బిఆర్ఎస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రెడ్డి సామాజిక వర్గం కావడం మూలంగా బైరామాలు గూడ ఫ్లైఓవర్ కి దివంగత వంగ మధుసూదన్ రెడ్డి పేరు పెట్టడానికి సహకరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ప్రయత్నించడం దుర్మార్గమని అన్నారు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్తలు. ఆనాడే ఈ దేశంలో విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని చెప్పినటువంటి మహానుభావులు ఆయనకు భారతరత్న ఇవ్వాలి అని అయన ఫోటో కి పూలు వేసి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.అదేవిదంగా ఎల్ బి నగర్ లోని భైరమాల్ గూడ బ్రిడ్జికి మహాత్మా పూలే పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రజా భవన్ కు మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టారని ఎన్ బి నగర్ లో బీసీ సమాజము బలంగా ఉందని అందుకే ఇక్కడ మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం కూడా పెట్టడం జరిగింది. కొందరు వ్యక్తుల పేర్లు పెట్టడంలో కొందరు నాయకులు ఎలాంటి త్యాగం, పోరాటం చేయకుండానేవారి వ్యక్తిగత స్వార్థం కోసము వ్యక్తుల పేర్లు ఫ్లైఓవర్లకు పెట్టాలని తహతలాడుతున్నారు అలాంటి ధోరణి మంచిది కాదని హితవు పలికారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, హైదరాబాద్ ఇన్చార్జ్ బావన, మేడ్చల్ మల్కాగిగిరి యువజన సంఘం అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాకాల నరసింహ, సింగం అరుణ్,,ఎన్టీఆర్ నగర్ డివిజన్ అధ్యక్షులు సంపత్ ప్రసాద్, కొత్తపేట డివిజన్ అధ్యక్షులు స్వామి ముదిరాజ్, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ హజ్రత్ గాలిబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్ర మంత్రి కావాలని హజ్రత్ గలిబ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**ప్రార్థనలో పాల్గొన్న మైనార్టీ నాయకుడు ఎండి రహీమ్ షరీఫ్, మాధగోని జంగయ్యగౌడ్**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండలం లోని రాచకొండ హజ్రత్ గాలిబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభమైనవి.హజ్రత్ గాలిబ్ దర్గాను దర్శించుకుని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మంత్రి కావాలని మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకుడు ఎండి రహీంషరీఫ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం.వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్, కే జీఎన్ 9 టీవీ చైర్మన్ మహమ్మద్ వాహిద్, సేవాలాల్ సేనరాష్ట్ర నాయకుడు నేనావత్ శ్రీనివాస్ నాయక్, కలిసి దర్గాలో దట్టి సమర్పించి పూలువేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో నేను ఉన్నాను అంటూ ప్ర జలకు అభయమిచ్చే గొప్ప డైనమిక్ ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజగోపాల్ రె డ్డి అని అన్నారు నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందించి. వారికి అండగా ఉంటూ అన్నిరకాలుగా సహాయంచేసి. సేవచేసే గొప్ప ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు అలాంటి ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మంత్రి అయితే రాష్ట్రప్రజల కు అండగా ఉంటాడు అని అన్నారు. రాబోయే ఉర్సుఉత్సవాల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి.రాజగోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంత్రి హోదాలో పాల్గొనాలని ఆ అల్లాని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోఎస్టీ సెల్ నాయకుడు ఆంబోతురామునాయక్, మాదగోని రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు



## వీరభద్ర కు ఉత్తమ షార్ట్ ఫిలిం అవార్డ్స్ అందించిన బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ కన్సల్టెంట్ అధినేత

**దుబాయిలో తన చిత్రాల ప్రదర్శనకు అవకాశం కల్పించిన-బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ కన్సల్టెంట్ సంస్థ.!**

**దుబాయిలో వేదికపై తన షార్ట్ ఫిలిమ్స్ ప్రదర్శించడం గర్వంగా ఉంది --పుట్ట వీరభద్ర**


హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : శ్రీకాకుళం జిల్లాకు చెందిన యువ చిత్ర దర్శకుడు పుట్ట వీరభద్ర షార్ట్ ఫిలిం పోటీ కార్యక్రమంలో విశిష్ట ప్రతిభ కనబరిచి గొప్ప గుర్తింపు పొందాడు. ఈ పోటీని బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ కన్సల్టెంట్ వారు విశాఖపట్నంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 600 షార్ట్ ఫిలిమ్స్ రీల్స్ వచ్చాయి. వాటి నుంచి కేవలం 10 ఉత్తమ వృత్తులను ఎంపిక చేయగా అందులో పుట్ట వీరభద్ర దర్శకత్వం వహించిన 3 కృతులు 2 షార్ట్ ఫిలిమ్స్ ఒక రియల్ చోటు దక్కించుకోవడం విశేషం. ఈ ప్రతిభకు పుట్ట వీరభద్ర కు ఉత్తమ షార్ట్ ఫిలిం అవార్డును బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ కన్సల్టెంట్ సంస్థ అధినేత సంతోష్ కుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో తనను ఘనంగా సత్కరించి. విశాలమైన అవార్డును ప్రధానం చేశారు. కథ, నిర్మాణం, దర్శకత్వం, ప్రతిభ మరియు విజువల్ ప్రదర్శనలో చూపిన నైపుణ్యానికి ఈ గుర్తింపు లభించిందని. ప్రత్యేకంగా బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ కన్సల్టెంట్ సంస్థ వారు దుబాయ్ వెళ్లి తమ షార్ట్ ఫిలింలో అక్కడ తెలుగు సంఘాలు, తెలుగు ప్రేక్షకుల ముందు ప్రదర్శించే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా పుట్ట వీరభద్ర మాట్లాడుతూ తన దర్శకత్వం ప్రయాణంలో ఈ గుర్తింపు ఎంతో ఆనందాన్ని ప్రోత్సాహాన్ని అందించిందని దుబాయ్ వేదికపై తన చిత్రాలను ప్రదర్శించడం గర్వంగా ఉందని భావిస్తున్నానని తెలిపారు. ఈ విజయం గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న యువ చిత్ర దర్శనకులకు స్ఫూర్తిగా నిలుస్తుందని కృషి, నిబంధత ఉంటే అంతర్జాతీయ వేదికలపై గుర్తింపు సాధ్యమని తెలిపారు

## కుట్రలు చేస్తే... మీ అందరినీ రాజకీయ సమాధి చేస్తా: బండి సంజయ్

కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒకటేనని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఆ మూడు పార్టీలకు ప్రేమికుల రోజు శుభాకాంక్షలు అని వ్యగ్యంగా అన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఎక్కువ స్థానాలు వచ్చినప్పటికీ... మేయర్ పీఠం దక్కించుకుంటామని కాంగ్రెస్, బీఆర్ఎస్ చెబుతున్నాయని... ఏ విధంగా దక్కించుకుంటాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రెండు పార్టీలు ఒకటే అనే విషయం కరీంనగర్ వేదికగా బయటపడుతోందని చెప్పారు. కరీంనగర్ మేయర్ పీఠం తమదేనని బండి సంజయ్ అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తే... కరీంనగర్ నుంచే యుద్ధాన్ని ప్రారంభిస్తానని హెచ్చరించారు. వారందరినీ రాజకీయ సమాధి చేస్తానని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ కార్యకర్తల శక్తి, దమ్ము మీకు తెలియదు అని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్లో బీజేపీకి కేవలం 13 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంటెలిజెన్స్ విభాగం నివేదిక ఇచ్చిందని సంజయ్ తెలిపారు. అందుకే, ఈ విజయాన్ని ఇంటెలిజెన్స్ కే అంకితమిస్తున్నామని అన్నారు. మేయర్ పదవి కోసం గుంటనక్కలన్నీ ఏకమయ్యాయని మండిపడ్డారు. బీజేపీ సింహమని, సింగిల్ గానే వస్తుందని చెప్పారు. మరోవైపు, కరీంనగర్ కార్పొరేషన్లో మొత్తం 66 డివిజన్లు ఉండగా... బీజేపీ 30 డివిజన్లలో జయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9 స్థానాలకే పరిమితమయ్యాయి. ఈ నెల 16న కార్పొరేటర్ల ప్రమాణస్వీకారం ఉంటుంది.


**హయత్ నగర్, పద్మావతి కాలనీ ప్రజలందరికీ భక్తిపూర్వకంగా మహాశివరాత్రి శుభాకాంక్షలు**


**ఈ పవిత్రమైన రోజున శివనామస్మరణతో ఉపవాస, జాగరణలతో పరమేశ్వరుని ఆశీస్సులు పొందండి**



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ పద్మావతి కాలనీ ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శు భాకాంక్షలు తెలుపుతూ పరమశివుని కృపాకటాక్షాలతో మీ జీవితం సుఖ సంతోషాలతో, ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ పవిత్రమైన రోజున శివనమస్మరణతో ఉపవాస, జాగరణలతో పరమేశ్వరుని ఆశీస్సులు పొందాలని, శివలింగానికి అభిషేకాలు, పూజలు జాగరణ చేయడం ద్వారా మనసుకి ప్రశాంతత, ఆత్మశుద్ధి కలుగుతాయి అన్నారు. మీ కుటుంబ సభ్యులందరికీ భక్తి పూర్వకంగా మహాశివరాత్రి శుభాకాంక్షలు..

**మీ పద్మావతి కాలనీ ప్రెసిడెంట్,**
**శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ అధినేత బండారు సుధాకర్ రెడ్డి**

**భువనగిరి మండల ప్రజలకు భక్తిపూర్వకంగా మహాశివరాత్రి శుభాకాంక్షలు**



ఈ పవిత్రమైన రోజున శివనామస్మరణతో ఉపవాస, జాగరణలతో పరమేశ్వరుని ఆశీస్సులు పొందండి భువనగిరి మండల ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శు భాకాంక్షలు తెలుపుతూ పరమశివుని కృపాకటాక్షాలతో మీ జీవితం సుఖ సంతోషాలతో, ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ పవిత్రమైన రోజున శివనమస్మరణతో ఉపవాస, జాగరణలతో పరమేశ్వరుని ఆశీస్సులు పొందాలని, శివలింగానికి అభిషేకాలు, పూజలు జాగరణ చేయడం ద్వారా మనసుకి ప్రశాంతత, ఆత్మశుద్ధి కలుగుతాయి అన్నారు. మీ కుటుంబ సభ్యులందరికీ భక్తి పూర్వకంగా మహాశివరాత్రి శుభాకాంక్షలు..

**తాజ్ పూర్ గ్రామ సర్పంచ్, భవనగిరి మండల**
**సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి ....మీ ర్యాకల సంతోష- శ్రీనివాస్**



## పదవీ విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగికి సన్మానం


వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన అనుపురం నాగేశ్వర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలంగా సేవలందించి ఇటీవలే ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా శనివారం ఇటిక్యాల గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖమైయంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్నలింభాద్రి గౌడ్, వార్డు సభ్యులు నిగ భూమేష్, నేతుల రాజేందర్ , నాయకులు కొక్కెర రాజారెడ్డి, కుంట జలపతి రెడ్డి, చంద్రకంటి రవీందర్, మహేష్, అంజయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఇటిక్యాల యువకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన అరికుప్పల అరుణ్, నేరెళ్ల ఇంద్రనీల్ లు శనివారం జరిగిన 5 నియోజకవర్గాల వాలీబాల్ టోర్నమెంట్, సెలెక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని గ్రామపంచాయతీ పాలకవర్గం, ఇటిక్యాల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ...రాష్ట్రస్థాయిలో నిర్వహించే వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగిరెడ్డి, సాయిరెడ్డి, గ్రామ సేవా సమితి సభ్యులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, వార్డు సభ్యులు నిగ భూమేష్, కొక్కెర రాజేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజశేఖర్, కోశాధికారి బయ్యని ఆంజయ్య, కార్యదర్శి కుంచెపు గణేష్. ఉపాధ్యక్షులు నరేష్, దగడు వేణు, నేరెళ్ల గంగాధర్, కొక్కెర శేఖర్, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడే శ్రీ రాజ రాజేశ్వర నాగాలయం లో మహాశివరాత్రి జాతర

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట శ్రీ రాజ రాజేశ్వర నాగాలయం లో మహాశివరాత్రి జాతర ఘనంగా నిర్వహించానున్నట్లు ఆలయ ఇఓ విక్రమ్ గౌడ్, చెర్మన్ దానవేని రాములు అన్నారు. 15-02-2026 నాడు మహాశివరాత్రి రోజున సాయంత్రం 4-35 నిమిషాలకు స్వామి కళ్యాణం, శివరాత్రి జాగరణ సమయంలో సంస్కృతిక కార్యమాలు, రుద్రాభిషేకం, నవగ్రహా హోమము, తేది 16-02-2026 నాడు మధ్యాహ్నం 12 గంటల సమయనికి రథోత్సవం కార్యక్రమాలు ఉంటాయని, వేలాదిగా తరలి వచ్చే భక్తులకు త్రాగు నీరు తదితర మౌళిక వసతులు కల్పించడం జరిగిందని ,వైద్యశాఖ ద్వార వైద్య శిభిరంతో పాటు అంబులెన్స్ అందుబాటులో ఉంటుంది అని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు నడుస్తోందని, దేవాదాయ ధర్మాదాయ, మండల పరిషత్, పోలీస్, విద్యుత్, ఫైర్ తదితర శాఖల సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.



## సీనియర్ జర్నలిస్టు మల్కయ్యకు ఉత్తమ జర్నలిస్టు అవార్డు

కాప్రా వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 :

మూడు దశాబ్దాలుగా నిబద్ధతతో పాత్రికేయ వృత్తిని కొనసాగించడం కత్తి మీద సామే. కానీ ఎంతటి కఠిన పరిస్థితులు ఎదురైనా విలువలను కాపాడుకుంటూ వస్తున్న ప్రజాపక్షం మేడ్చల్ జిల్లా ప్రతినిధి టి.మల్కయ్య ఫిబ్రవరి 14వ తేదీ శనివారంనాడు ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్నారు. నైతికతకు గుర్తింపులో జాప్యం కావచ్చు కానీ, ఏదో ఒకరోజు వెతుక్కుంటూ వస్తుందన్నది మల్కయ్య విషయంలో రుజువైంది. కలంతో సమాజసేవకు మరింత అంకితభావంతో పని చేస్తాడనడంలో సందేహమే లేదు.తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి. చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు టి. మల్కయ్య అందుకున్నారు. స్థానిక పాత్రికేయులు మల్కయ్య ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 14: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ గిరిజన శక్తి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ నాయకత్వంలో ఓయూ ఎన్‌సీసీ గేట్ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ వైస్ చాన్స్‌లర్, టీజీపీఎస్సీ సభ్యుడు ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని, హింసా మార్గం, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉపదేశించి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన విప్లవ చైతన్యమూర్తి సంత్ సేవాలాల్ మహారాజ్ దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్తగా నిలిచారని పేర్కొన్నారు.తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఆయన జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టూటా ప్రధాన కార్యదర్శి ప్రో. శ్రీను నాయక్, ఎలక్ట్రికల్




డీఈలు అమర్ సింగ్, బాలాజీ నాయక్, భీమ్లా నాయక్, డా. కరాటే రాజు నాయక్, ఎస్ఐ జవేందర్ నాయక్, తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, ఎల్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ నాయక్, ప్రధాన కార్యదర్శులు విజయ్ నాయక్, నరేష్ నాయక్, టీజీఎస్ రాష్ట్ర నాయకులు సతీష్ నాయక్, హనుమంతు నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజశేఖర్ నాయక్, ప్రేమ్ సింగ్, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించింది -- డిసిసి అధ్యక్షులు బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన ఎన్నికల్లో ఆరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు బీర్ల అయిలయ్య అన్నారు.ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మరింత చేరువైందన్నారు.జిల్లాలోని అన్ని చైర్మన్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఇందుకు నిదర్శనం అన్నారు.గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం గుర్తు చేశారు. రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ఇది పునరావృతం అవుతుందన్నారు.సామాజిక పొందుకలో కొందరికి సీట్లు రానివారు అధైర్య పడాల్సిన పని లేదన్నారు.మార్కెట్ కమిటీ పిఎసిఎస్ కార్పొరేషన్లలలో నామినేట్ పోస్టులలో వారికి అవకాశం ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ బిజెపికి లోపాయికారిగా సహకరించడం వల్లే యాదిరిగుట్టలో ఆ రెండు సీట్లు బిజెపికి వచ్చాయి.కేవలం ఒకే ఒక సీటు బీఆర్ఎస్ పరిమితమైందన్నారు. ఆలేరులో 54 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీ వైపు వస్తే బీఆర్ఎస్ కు కేవలం 34 శాతం ఓట్లే వచ్చాయని 20 శాతం ఓట్లతో కాంగ్రెస్ చాలా ముందున్న విషయం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల వల్ల ప్రజా ప్రభుత్వం ప్రజ పాలన ద్వారా ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఆలేరులో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్, కల్లూరు రామచంద్రారెడ్డిలు ఎన్ని కుయుక్తులు పన్నిన ప్రజలు మూడు సీట్లకు పరిమితం చేశారన్నారు. గొంగిడి మహేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి బిఆర్ఎస్ క్లీన్ షిప్ చేస్తుందని ప్రగల్బాల్ పలికారు రెండు మున్సిపాలిటీల్లో కేవలం నాలుగు స్థానాలకు నీ పార్టీనీ పరిమితం చేశావెందుకు అని ప్రశ్నించారు.



కమ్యూనిస్టులు కాంగ్రెస్ ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లి 16 స్థానాలు కైవసం చేసుకుందన్నారు. బిజెపికి అవయవ దానం చేసి నాలుగు స్థానాలు గెలిపించవన్నారు.ధైర్యం ఉంటే బిజెపి బిఆర్ఎస్ కలిసి పోటీ చేయొచ్చు కదా అని ఎద్దేవా చేశారు. రెండు మున్సిపాలిటీల్లో 24 స్థానాల్లో 67% కౌన్సిలర్లుగా కాంగ్రెస్ వైపు నుండి గెలిస్తే బిజెపి బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకొని కూడా 33 శాతానికి కౌన్సిలర్లుగా ఎనిమిది సీట్లకు పరిమితమయ్యారని బిఆర్ఎస్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది అన్నారు.యాదగిరిగుట్ట ఆలేరులో ఓటేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్,పిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి,ఎంఎ ఏజాస్,ఎండీ బాబా,మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని మాదిగ లకు ఇవ్వాలి.

**-ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్.**

శంకర్ పల్లి ఫిబ్రవరి 14 :వార్త మిర్రర్ :శంకర్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్సీ మాదిగ కులానికి చెందిన వారికి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు.నేటి వరకు శంకర్ మండలంలో ఎంపీపీ, జెడ్పీటీసీ అవకాశం ఇవ్వలేదు కావున ఈ సారి శంకర్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి మాదిగ కులానికి ఇవ్వాలి అని రంగారెడ్డి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే కాలే యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భారత్ విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని ప్రవీణ్ కుమార్ అన్నారు.





# మరణంలోనూ వీడని బంధం.. భార్య చనిపోయిన 24 గంటల్లోనే భర్త మృతి..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14

భార్య మరణాన్ని తట్టుకోలేక ఆమె మరణించిన మరుసటి రోజే భర్త కూడా ప్రాణాలు కోల్పోయిన ఘటన కోమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహేగాం మండల పరిధిలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన దుర్గం వినోద్ అనే వ్యక్తికి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం గురిజాల గ్రామానికి చెందిన సువర్ణ అనే యువతితో 2020లో వివాహం జరిగింది. అయితే ఈ దంపతులు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అంతా హ్యాపీగా ఉందనే క్రమంలో భార్య సువర్ణకు ఆరోగ్యం క్షీణించింది. దీంతో గత కొన్నాళ్లుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతుంది. ఇటీవల ఆమె పరిస్థితి మరింత విషమించడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు కుటుంబ సభ్యులు.. అయితే అక్కడే హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సువర్ణ మృతి చెందింది. ఇక సువర్ణ మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు కుటుంబ సభ్యులు.. అయితే అంత్యక్రియలు ముగించుకొని ఇంటికి రాగానే భర్త వినోద్ అస్వస్థతకు గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వినోద్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్టు నిర్ధారించారు. 24 గంటల వ్యవధిలోనే భార్య భర్తలు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో కమ్మర్‌పల్లి గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.



# భైరామాల్ గూడ ఫ్లైఓవర్ కి మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టాలి

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్**

ఎల్బీనగర్ 14 ఫిబ్రవరి బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రెడ్డి సామాజిక వర్గం కావడం మూలంగా బైరామాలు గూడ ఫ్లైఓవర్ కి దివంగత వంగ మధుసూదన్ రెడ్డి పేరు పెట్టడానికి సహకరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్తలుఆనాడే ఈ దేశంలో విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని చెప్పిన మహానుభావులు ఆయనకు భారతరత్న ఇవ్వాలని అయన ఫోటో కి పూలు వేసి ఘనంగా నివాళులను అర్పించారు. అదేవిదంగా ఎల్ బి నగర్ లోని భైరమాల్ గూడ బ్రిడ్జ్ికి మహాత్మా పూలే పేరు పెట్టాలని రాజాధికార పార్టీ ఎల్బీనగర్ ఇన్చార్జి బొంగు వెంకటేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రజా భవన్ కు మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టారని, ఎల్బీనగర్ లో బీసీ సమాజము బలంగా ఉన్న కారణంగా మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు చేశారని నాయకులు తెలిపారు. కొందరు వ్యక్తుల పేర్లు పెట్టడంలో కొంతమంది నాయకులు ఎలాంటి త్యాగం, పోరాటం చేయకుండానే వారి వ్యక్తిగత స్వార్థం కోసము వ్యక్తుల పేర్లు ఫ్లైఓవర్లకు పెట్టాలని తహతహలాడుతున్నారని వెంకటేష్ గౌడ్ విమర్శ చేశారు. అలాంటి ధోరణి మంచిది కాదని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, హైదరాబాద్ ఇన్చార్జ్ బావన, మేడ్చెల్ మల్కాగిగిరి



యువజన సంఘం అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాకాల నరసింహ, సింగం అరుణ్, ఎన్టీఆర్ నగర్ డివిజన్ అధ్యక్షులు సంపత్ ప్రసాద్, కొత్తపేట డివిజన్ అధ్యక్షులు స్వామి ముదిరాజ్, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ అనాధశ్రమానికి కెఎల్ఆర్ చేయూత

**- అభాగ్యుల గూడు కోసం రూ.10 లక్షల విరాళం**

**- నాదర్ గుల్ గ్రామంలో సమస్యలపై పర్యటన**

**- అనాధలకు పండ్లు పంపిణీ చేసిన కెఎల్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 : అభాగ్యుల గూడు కోసం పేదల పెన్నిధి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మానవత్వం చాటుకున్నారు జిహెచ్ఎంసి పరిధి నాదర్ గుల్ డివిజన్ పరిధిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు.నాదర్ గుల్ లోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమాన్ని ఈ సందర్భంగా సందర్శించారు మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వారిని, అభాగ్యులను చేరదీస్తున్న ఆశ్రమ నిర్వాహకులు గట్టు గిరిని అభినందించారు నూతన భవన నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. కెఎల్ఆర్ నుంచి రూ. 10లక్షల భవన నిర్మాణానికి మెటీరియల్ ఇస్తామని ఛైర్మన్ లక్ష్మారెడ్డి కిచ్చెన్న చెప్పటంతో నాదర్ గుల్ కాంగ్రెస్ నేతలు, అనాధాశ్రమ నిర్వాహకులు, స్థానిక ప్రజలు హర్షద్వానాలు వ్యక్తం చేశారు.పేదలకు పండ్లు పంపిణీ చేసిన కెఎల్ఆర్ జీవితాంతం బడుగు, బలహీన వర్గాలు, పేదలు, అభాగ్యులకు సేవ చేసేందుకే కెఎల్ఆర్ ట్రస్ట్ స్థాపించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాదర్ గుల్ డివిజన్ నాయకులు, ఆశ్రమ నిర్వాహకులు, అభాగ్యులు, స్థానికులు పాల్గొనారునారు

# శ్రీ దుబ్బరాజేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ దుబ్బరాజేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవానికి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దంపతులు హాజరై పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు కలెక్టర్ దంపతులను ఆశీర్వదించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అంద జేశారు. దుబ్బ రాజన్న ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కల్యాణవేదికపై శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని జిల్లా కలెక్టర్ దంపతులు, విశేషంగా హాజరైన భక్తులు తిలకించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ ఆధ్యాత్మిక శాంతి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, శివపార్వతుల దివ్య ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ కలగాలని ఆకాంక్షించారు. జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, శానిటేషన్, పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని సురక్షిత త్రాగునీటి సౌకర్యం సమృద్ధిగా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందరు అధికారులు సమన్వయంతో పని చేస్తూ భక్తులందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఆలయ ఈవో అనూష , వహీద్, ఎంపీడీవో సలీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించిన ప్రముఖ న్యాయవాది రంగా ప్రవీణ్ కుమార్ గుప్తా

**న్యాయవాది ఖాదర్ హత్యను తీవ్రంగా ఖండించిన న్యాయవాది రంగా ప్రవీణ్**



ఎల్బీనగర్ 14 ఫిబ్రవరిన్యాయవాది కాదర్ హత్యను తీవ్రంగా ఖండిస్తు రంగారెడ్డి కోర్టు వద్ద న్యాయవాదులు రంగా ప్రవీణ్ కుమార్, ప్రసాద్, పి. నర్రి స్వామి, నాగ నరసింహ, వనం శ్రీకాంత్, యస్. విజయ మోహన్, పైల్లా అరవిందారెడ్డి తదితర న్యాయవాదులు తీవ్రంగా నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రముక న్యాయవాది రంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు మూడు రోజుల క్రితం సోదరి స్వప్న హత్య మరవక ముందే న్యాయ వాది కాదర్ హత్య తో రాష్ట్రంలో పోలీస్, రాజ్యాంగ వ్యవస్థ నిర్వీర్యమై పోయాయని ఆందోళన వ్యక్తం చెసారు. అడ్వకేట్ రక్షణ చట్టం వెంటనే అమలు చెయలని లేని పక్షంలో చలో అసెంబ్లి, కలెక్టరెట్, కమిషనరేట్ లను ముట్టడి కార్యక్రమాలు చేపడతామని రంగా ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో చేపడతామని ఆయన గుర్తు చేశారు.

# పుల్వామా అమరవీరులకు ఘన నివాళులు:



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14: పుల్వామా ఆత్మాహుతి దాడిలో వీరమరణం పొందిన భారతీయ జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ శనివారం రాయికల్ పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, వివిధ సంఘాలు నాయకులు అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?బ్లాక్ డే: మరువలేని విషాదం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫిబ్రవరి 14 భారత చరిత్రలో అత్యంత విషాదకరమైన బ్లాక్ డే' అని పేర్కొన్నారు. 2019లో జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాలో ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడిలో 40 మంది సిఆర్పిఎఫ్, జవాన్లు అసువులు బాసడం దేశాన్ని తీవ్రంగా కలచివేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జవాన్ల సేవలు వెలకట్టలేనివి.?అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారు కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు:?అహర్నిశల సేవ: దేశ సరిహద్దుల్లో రాత్రింబవళ్లు శ్రమిస్తూ, ప్రాణాలకు తెగించి రక్షణ కల్పిస్తున్న జవాన్ల సేవలు వెలకట్టలేనివి.? రుణపడి ఉన్న దేశం: ఉగ్రవాదుల పిరికిపంద చర్య వల్ల వీరమరణం పొందిన జవాన్లకు దేశ ప్రజలంతా ఎల్లప్పుడూ రుణపడి ఉంటారు.?మరువలేని త్యాగం: పాకిస్తాన్ ఉగ్రమూకల దాడిలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగాన్ని భారతదేశం ఎన్నటికీ మరువదు. ?జవాన్ల త్యాగాలు వృధా కావని, వారి స్ఫూర్తితో దేశ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఇంట్లోనే ఉండి నెలకు రూ.30 వేల సంపాదించే బిజినెస్! మహిళల కోసం ప్రత్యేకం.

ఇంట్లో ఉంటూనే డబ్బు సంపాదించాలనుకునే మహిళల కోసం ఇది ఒక అద్భుతమైన అవకాశం. తక్కువ పెట్టుబడితో (సుమారు రూ.30,000) మీ ఇంటి నుంచే పిజ్జా క్లౌడ్ కిచెన్‌ను ప్రారంభించవచ్చు. యువతకు ఆరోగ్యకరమైన జంక్ ఫుడ్ అందించడంతో పాటు, స్విగ్గి, జొమాటో ద్వారా ఆర్డర్లు తీసుకొని మంచి ఆదాయం పొందవచ్చు.చాలా మంది మహిళలు ఇంట్లో ఉండే ఏదో ఒక మంచి బిజినెస్ చేసి డబ్బులు సంపాదించాలని అనుకుంటారు. అయితే ఏ బిజినెస్ చేయాలి? మంచి ఆదాయం ఎలా పొందాలనే విషయంలో వారికి సరైన అవగాహన ఉండకపోవచ్చు. అలాంటి వారికి కోసమే ఈ బెస్ట్ బిజినెస్ ఐడియా. ఈ వ్యాపారం చేయడం ద్వారా మీరు పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించుకునే అవకాశం ఉంటుంది. జంక్ ఫుడ్ తినేందుకు యువత ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అయితే ఈ జంక్ ఫుడ్ హెల్త్‌కి అంత మంచిది కాదని డాక్టర్లు చెబుతుంటారు. ఎవరు ఎన్ని చెప్పినా తినే వాళ్లు ఆ అలవాటును మానడం లేదు. అయితే ఈ జంక్ ఫుడ్ ఎక్కువగా తినే వారి ఆరోగ్యం చెడిపోకుండా, జంక్ ఫుడ్‌ను కాస్త మంచిగా ఇంటి వద్ద తయారు చేసినట్లయితే ఆరోగ్యకరం అని చెప్పవచ్చు. మీరు ఇంటి వద్దనే జంక్ ఫుడ్ తయారు చేసి అమ్మితే, కలిగిన ఆహార పదార్థాలను తినేందుకు జనం ఎక్కువగా ఆసక్తి చూపించే అవకాశం ఉంది. మీరు ఇంటి వద్ద ఉంటూనే క్లౌడ్ కిచెన్ ఓపెన్ చేసి పిజ్జా తయారీ మేకింగ్ బిజినెస్ ప్రారంభించవచ్చు.



ఇందుకోసం మీరు మినీ పిజ్జా ఓవెన్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది ఇది ఎలక్ట్రిక్ ఆధారంగా పనిచేస్తుంది దీని ధర రూ.10,000 నుంచి ప్రారంభం అవుతుంది. ఇక ఇతర ఖర్చులకు రూ.20 వేల వరకు అవుతుంది. అనంతరం మీరు ఒక గదిని ఏర్పాటు చేసుకొని అందులో పిజ్జా తయారీ చేసుకుంటే సరిపోతుంది. ఇక ఆర్డర్ల కోసం స్విగ్గి, జొమాటో లో రిజిస్టర్ చేయించుకుంటే సరిపోతుంది.

# క్రెడిట్ కార్డు బిల్లును ఈఎంఐలోకి మారుస్తున్నారా..? లాభ, నష్టాలు ఇవే..




క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటివారు బిల్లును ఈఎంఐ రూపంలోకి మారుస్తారు. ఇలా మార్చడం వల్ల బిల్లు తగ్గుతుందని, వాయిదాల రూపంలో కట్టవచ్చని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల లాభ, నష్టాలు ఏంటి? అనే వివరాలు చూద్దాం.ఈ మధ్య అందరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. క్రెడిట్ కార్డ్ లేనివారంటూ ఎవరూ కనిపించడం లేదు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అనే సంబంధం లేకుండా సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతీఒక్కరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. అంతలా క్రెడిట్ కార్డ్ వినియోగం అనేది పెరిగిపోయింది. బ్యాంకులు కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు క్రెడిట్ కార్డులను తెగ జారీ చేస్తున్నాయి. కస్టమర్లకు ఫోన్ చేసి మరీ క్రెడిట్ కార్డు తీసుకుంటే అనేక డిస్కౌంట్స్ ఇస్తామంటూ ఆఫర్లు మీద ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ ఆఫర్లకు ఆశపడి క్రెడిట్ కార్డు తీసుకునేవారు కూడా ఉన్నారు. అయితే క్రెడిట్ కార్డువాడేవారు చాలామంది బిల్లు కట్టలేక.. ఆ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకుంటారు. ఇలా మార్చుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి..? బిల్లును ఈఎంఐ రూపంలో కి మార్చుకోవడం వల్ల సిబిల్ స్కోర్ ఎఫెక్ట్ అవుతుందా అనే విషయాలు చూద్దాం.

**సిబిల్ స్కోర్ పెరిగే అవకాశం**

బిల్లును ఈఎంఐగా మార్చుకున్నప్పుడు.. టైమ్ ప్రకారం ఈఎంఐ చెల్లించాలి. ఇలాంటి సమయంలో మీ సిబిల్ స్కోర్ పెరుగుతుంది. అంతేకాకుండా క్రెడిట్ యుటిలైజేషసన్ రేషియా పెరగకుండా చూసుకోవాలి. ఈ రేషియా 30 శాతంగా ఉంటుంది. దీనిని మించి మీరు ఖర్చు చేస్తే సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇక మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల బిల్లు చెల్లించాల్సిన సమయం కూడా పెరుగుతుంది.

**నష్టాలు ఇవే**

బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకున్నందుకు ప్రాజెసింగ్ ఫీజ్, జీఎస్టీతో పాటు ఇతర ఫీజులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఛార్జీలను మీ క్రెడిట్ కార్డు నుంచే బ్యాంకులు తీసుకుంటాయి. ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే లేట్ ఫీజులు భారీగా ఉంటాయి. వీటిని గమనించుకుని క్రెడిట్ కార్డ్ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకోవాలి. అవగాహన లేకుండా మార్చుకుంటే మీకే నష్టం జరుగుతుంది.

# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..



వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం.వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు.

# తక్కువ ధరకే సరికొత్త ఇయర్ బడ్స్.. ఎంతసేపు పెట్టుకున్నా ఇబ్బందే ఉండదు..



మార్కెట్లోకి ఇటీవల కొత్త కొత్త ఇయర్ బడ్స్ వస్తున్నాయి.అత్యాధునిక ఫీచర్లు వీటిల్లో ఉంటున్నాయి. సాధారణంగా ఇయర్స్ బడ్స్ ఎక్కువసేపు వాడితే చెవికి కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి ప్రాబ్లం లేకుండా తాజాగా ఒక కంపెనీ స్కిన్ ఫ్రెండ్లీ ఇయర్ బడ్స్‌ను మార్కెట్లోకి తెచ్చింది.ఇయర్స్ బడ్స్‌ను ఇటీవల ఎక్కువమంది వాడుతున్నారు. సింపుల్‌గా ఉండటంతో పాటు ట్రెండీగా ఉండటంతో స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేవారందరూ ఇయర్స్ బడ్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ క్యాన్సలేషన్ అంటూ అనేక ఫీచర్లతో ఇయర్ బడ్స్ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తాజాగా సెన్‌హైజర్ అనే కంపెనీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. దీని ధర ఎంత..? ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి? అనే వివరాలు చూద్దాం. సాధారణంగా ట్రాఫిక్, ట్రావెలింగ్ సమయంలో డిస్టబెన్స్ వల్ల ఇయర్ బడ్స్‌లో వాయిస్ సరిగ్గా వినబడదు. కానీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ అలాంటి పరిస్థితుల్లో కూడా వాయిస్ క్లియర్‌గా వినిపించే ఫీచర్ తీసుకొచ్చారు. మూడు ఫిల్టర్లతో ఈ ఇయర్ బడ్స్‌ను ప్రవేశపెట్టారు.